# Eenadu

## nts gather in Hyderabad pleading health ministry to equalize UG and PG seats

**Date: 27/08/2013 | Edition: Hyderabad | Page: 5 | Source: Bureau | Clip size (cm): W: 10 H: 12**







ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

## యూజీ, పీజీ సీట్లు సమానంగా ఉండాలి

### వైద్య విద్యార్థుల డిమాండ్

దిల్‌సుఖ్‌నగర్: వైద్యానికి సంబంధించి యూజీ, పీజీ సీట్లు సమానంగా ఉండేలా ఆరోగ్య మంత్రిత్వశాఖ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైద్య విద్యార్థులు సోమవారం దిల్‌సుఖ్‌నగర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త వైద్య విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో భాగంగా నగరంలోని దిల్‌సుఖ్‌నగర్‌లో తాము నిరసన చేపట్టినట్లు విద్యార్థుల ప్రతినిధి నరేష్ అన్నారు. పీజీ సీట్లు సాధించడానికి పదే పదే పరీక్షలు రాయాల్సి వస్తోందని, దీని వల్ల తమ ఏకాగ్రత దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రత్యేక వైద్యుల కొరతకు కారణం తగినన్ని సీట్లు లేకపోవడమేనని చెప్పారు.